
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 222 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.09.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# స్వచ్ఛదనం -- పచ్చదనమే ఎజెండా






హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్ని శాఖలకు దిశానిర్దేశం చేశారు. అందులో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించనుంది. ఆరు అంశాల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సర్కారు నిర్ణయించింది. మొట్టమొదటగా పల్లెపల్లెనా పారిశుధ్యంపై దష్టి పెట్టనుంది. తాగునీరు, చెత్త నిర్వహణ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, రాబోయే వర్షాకాల ముందస్తు పనులపై దష్టి పెట్టే ప్రణాళికను తయారు చేసింది. ఏ రోజుకారోజు విభిన్న కార్యక్రమాలతో జనంలోకి వెళ్లేందుకు వీలుగా షెడ్యూలు రూపొందించింది. సుపరిపాలనతో గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు వీలుగా ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.

షెడ్యూల్ ఇదే

1. గ్రామీణ పరిశుభ్రత కార్యక్రమాలు -- మార్చి 6 నుంచి మార్చి 15
2. గ్రామాల ఆదాయం పెంపు చర్యలు -- మార్చి 16 నుంచి 31 వరకు
3. తాగునీటి సరఫరా -ఏప్రిల్ 1 నుంచి 15 వరకు
4. చెత్త తొలగింపు, చెత్త నిర్వహణ -- ఏప్రిల్ 16 నుంచి 30 వరకు
5. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం -- మే 1 నుంచి 15 వరకు
6. వానాకాలానికి ముందస్తు పనులు..ఏర్పాట్లు -- మే 16 నుంచి 31 వరకు

గ్రామీణ పరిశుభ్రత కార్యక్రమం

రహదారుల శుభ్రత, కాలువల మురుగు తొలగింపు, పాఠశాలలు, అంగన్వాడీలు, మార్కెట్లు, హాస్టళ్ల, బస్టాండ్లను శుభ్రపరచడం, రహదారుల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో పొదలను తొలగించడం, ఉపయోగంలో లేని బావులను మూసివేయడం, బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లడం, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రపరచడం, అవసరమైన సిబ్బంది, సామగ్రి కోసం ప్రణాళిక తయారు చేయడం, ఖర్చులు గ్రామపంచాయతీ సాధారణ నిధులు, రాష్ట్ర, కేంద్ర ఆర్థిక నిధులను వినియోగించడం.

గ్రామాల ఆదాయం పెంపు

సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల అభివద్ధి కార్యక్రమాలు, తాగునీటి సరఫరాలో చేపట్టే పనులు చేయడం. తాగునీటి సరఫరా ఇబ్బందులు తెలుసుకోవడం, పూర్తిగా పనిచేసేలా చేయడం, ముందస్తు చర్యలు, గ్రామపంచాయతీ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను వినియోగించడం, మార్చి 27 లోపు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేయడం, చేయాల్సిన పనులు, హ్యాండ్ పంపుల మరమ్మతులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్ పంపుల మరమ్మతులు, ఓవర్ హెడ్ ట్యాంకుల మరమ్మతులు, కొత్త ఇండ్లకు తాగునీటి కనెక్షన్లు ఇవ్వడం వంటి పనులను గ్రామపంచాయతీ స్థాయిలో మున్సిపల్ శాఖతో సమన్వయం చేయాలి.

చెత్త సేకరణ.. చెత్త నిర్వహణ

ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించడం, ప్రతి గ్రామపంచాయతీలో కంపోస్ట్ తయారు చేయడం, చెత్త నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, ఈ-వేస్ట్, బయోమెడికల్ వేస్ట్, శానిటరీ వేస్ట్‌ను సురక్షితంగా సేకరించి తొలగించడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులు పూర్తి చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు ఏర్పాటు చేయడం, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మించడం

ఉపాధి హామీలో చేపట్టేవి

నీటి సంరక్షణ పనులు, వ్యక్తిగత లబ్దిదారుల పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివద్ధి పనులు, వర్షాకాలానికి ముందస్తు సన్నద్ధం చేయడం. వర్షపు నీటి కాలువల మురుగు తొలగించడం, లోతట్టు ప్రాంతాల్లో మట్టి నింపడం, దోమల నివారణకు మందులు పిచికారీ చేయడం, ఫాగింగ్ డ్రై డే కార్యక్రమాలు నిర్వహించడం, మొక్కలు నాటడం, నరేగా పథకం ద్వారా గుంతలు తవ్వడం, మొక్కలు నాటేందుకు ప్రదేశాలు గుర్తించడం, నాటే మొక్కలను ఎంపిక చేయడం, రోడ్లు, భవనాల సంరక్షణ, గ్రామీణ రోడ్ల మరమ్మతులు, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌లో ఉన్న రోడ్ల సంరక్షణ, బీటీ రోడ్లను శుభ్రపరచడం, కిలోమీటర్ రాళ్లు, సమాచారం బోర్డులు, సైన్ బోర్డులు పునరుద్ధరించడం, భవనాల సంరక్షణ, పైకప్పులపగుళ్లను సరిచేయడం, ఆయా భవనాల టెర్రస్ శుభ్రపరచడం, భవనాలకు పెయింటింగ్ చేయడం.

# ఫైనల్‌లో టీమిండియా అఖండ విజయం




హైదరాబాద్: అమృత్ తెలంగాణ:గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా టీమిండియా హిస్టరీని డిఫీట్ చేసి చరిత్రను తిరగరాసింది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో వరుసగా రెండో సారి టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. తుది పోరులో 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టీ20 మెగా టోర్నీలో మొత్తం మూడు సార్లు ట్రోఫీని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ విక్టరీతో ఎంఎస్ ధోని, రోహిత్ శర్మలతో పాటు సూర్యకుమార్ కూడా చరిత్ర పుట్టల్లోకి ఎక్కాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లకుగాను 5 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లు నీషమ్ 3, రచిన్ రవీంద్ర ఒక వికెట్ తీశారు.


ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ నిర్దేశించిన లక్ష్యాన్ని 159 పరుగులకు ఆలౌట్ అయింది. కివీస్ బౌలర్లు సిఫెర్ట్(52) అర్ధ సెంచరీతో చెలరేగాడు. అలెన్(9), రచిన్ రవీంద్ర(1), ఫిలిప్స్(5), చాంప్‌మన్(3) దారుణంగా విఫలమైయ్యారు. మిచెల్ 17 నిరాశపరిచాడు. కెప్టెన్ శాంటర్న్(42) చివర వరకు క్రీజులో ఉండి ఒంటరి పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. భారత్ బౌలర్లు బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు, వరుణ్, పాండ్యా, అభిషేక్ తలా ఒక వికెట్ తీశారు.

ఫైనల్‌లో విజేత జట్టు టీమిండియాకు రూ.27.48 కోట్లు గెలుచుకుంది. రన్నరప్ టీం న్యూజిలాండ్ రూ.14.65 కోట్లు అందుకుంది. ఇక సెమీస్‌లో ఓడిన జట్లకు రూ.7.23 కోట్లు. అలాగే 5-12 స్థానాల్లో నిలిచిన ఒక్కో టీంలకు రూ.3.48 కోట్లు. 13-20 స్థానాల్లో నిలిచిన ఒక్కో జట్టు రూ.2.28 కోట్లు అందుకోనున్నాయి. 2024లో మొత్తం ట్రోర్నీ ప్రైజ్ మనీ రూ.100 కోట్లు ఉండగా ఈసారి 2026లో రూ.120.37 కోట్లు.

# రాష్ట్రపతి ప్రొటోకాల్: కేంద్రం ప్రశ్నలకు మమత సర్కార్ వివరణ

హైదరాబాద్:అమృత్ తెలంగాణ:రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించలేదని ఆరోపిస్తూ ... కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తికి లేఖ రాశారు. శనివారం బాగ్డోగ్రా విమానాశ్రయం సమీపంలో జరిగిన గిరిజన సంఘం అంతర్జాతీయ సంతాల్ సదస్సు కార్యక్రమంలో తక్కువమంది హాజరు కావడం పట్ల రాష్ట్రపతి ముర్ము నిరాశ వ్యక్తం చేశారు. వేదికను బిధాన్ నగర్ నుండి మార్చాలనే నిర్ణయాన్ని ప్రశ్నించారు.అయితే, భద్రత, ఇతర లాజిస్టిక్ కారణాలను చూపుతూ, అధికారులు వేదికను బాగ్డోగ్రా విమానాశ్రయానికి సమీపంలోని గోషైపూర్‌కు మార్చారని వివరణ ఇచ్చారు.ముర్ము మాట్లాడుతూ ."ఆ కార్యక్రమాన్ని బిధాన్‌నగర్‌లో నిర్వహించి ఉంటే బాగుండేది. అక్కడ తగినంత స్థలం ఉంది.చాలా మంది హాజరు కావచ్చు. కానీ రాష్ట్ర యంత్రాంగం అక్కడ సమావేశానికి ఎందుకు అనుమతించలేదో నాకు తెలియదు. ఈరోజు కార్యక్రమానికి ప్రజలు ఇక్కడికి రావడం కష్టంగా ఉండే ప్రదేశంలో జరుగుతోంది. బహుశా రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనుల సంక్షేమం అక్కర్లేదు, అందుకే వారు ఇక్కడికి రాకుండా నిరోధించబడ్డారు " అని ముర్ము అసహనాన్ని వ్యక్తం చేశారు రాష్ట్రాన్ని సందర్శించిన సందర్భంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రపతి ముర్మును అవమానించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆరోపిస్తూ, ఇది సిగ్గుచేటు, అని, టిఎంసి పాలన 'నిజంగా అన్ని పరిమితులను దాటిందని' ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# సరోగసీకి అనుమతివ్వాలి :హైకోర్టు




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:పిల్లలు లేని దంపతులకు సరోగసీ ద్వారా సంతానం పొందే హక్కును చట్టం కల్పించిందని పేర్కొంటూ హైకోర్టు తీర్పు వెలువరించింది. జన్యులోపాలున్న దంపతులకు సరోగసీ ద్వారా పిల్లలు పొందే అవకాశాన్ని నిరాకరించకూడదని తెలిపింది. ఇందుకు అవసరమైన అర్హత, ధృవీకరణ పత్రం జారీ చేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖను ఆదేశిస్తూ జస్టిస్ నగేష్ భీమపాక తీర్పు వెలువరించారు. హైదరాబాద్‌కు చెందిన వైద్య దంపతుల్లో సదరు మహిళకు... కంప్లీట్ ఆండ్రోజెన్ ఇన్సెన్సిటివిటీ సిండ్రోమ్ (సీఏఐఎస్) అనే అరుదైన జన్యు సమస్య వల్ల గర్భాశయం, అండాశయాలు లేవని పేర్కొన్నారు. భార్యకు సహజ గర్భధారణ సాధ్యం కానప్పుడు సరోగసీ ద్వారా సంతానం పొందే హక్కు చట్టంలో ఉందని గుర్తు చేశారు. అందువల్ల అధికారులు ధృవీకరణ పత్రం ఇవ్వకపోవడం సరోగసీ (నియంత్రణ) చట్టం ఉద్దేశానికి విరుద్ధమని పేర్కొన్నారు.

సినిమా థియేటర్లలో పార్కింగ్ ఫీజు వద్దు

మున్సిపాల్టీల పరిధిలోని సింగిల్ స్క్రీన్ సినిమా థియేటర్లలో పార్కింగ్ ఫీజు వసూలు చేయొద్దంటూ తెలంగాణ హైకోర్టు తాత్కాలికంగా ఆదేశాలు జారీ చేసింది. సినిమా టిక్కెట్ తీసుకున్న ప్రేక్షకుల నుంచి అదనంగా పార్కింగ్ రుసుము వసూలు చేయకుండా చూడాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని థియేటర్లకు సమాచారం ఇవ్వాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించింది. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని కోణార్క్ థియేటర్‌లో పార్కింగ్ ఫీజు వసూలు చేయడాన్ని సవాలు చేస్తూ రామావత్ ప్రేమ్‌కుమార్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎన్.వి. శ్రవణ్‌కుమార్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. 2021లో జీవో 121ను విడుదల చేయటం ద్వారా పార్కింగ్ వసూలుకు అనుమతి ఇవ్వడాన్ని నిలిపివేశారు.

# సత్వర న్యాయం అందించేందుకే నూతన కోర్టు భవనం




రాజన్న సిరిసిల్ల.అమృత్ తెలంగాణ: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్‌తో పాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపనలో పాల్గొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కషి చేయాలన్నారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్‌లోనున్నట్టు తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ద చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు.

న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం

ఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్నిమరింతబలోపేతంచేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హై కోర్టు న్యాయమూర్తి, జిల్లా కోర్టు పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ అన్నారు. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. రైతు ఖాతాల్లోకి నిధులు..






హైదరాబాద్, అమృత్ తెలంగాణ: తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల ఆర్థికాభివృద్ధికోసం అనేక చర్యలు చేపడుతోంది. రైతుల పంట సాగులో ఆర్థిక సహాయంతోపాటు వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద సబ్సిడీపై రైతులకు కావాల్సిన వ్యవసాయ యంత్రాలను అందజేస్తోంది. అయితే, వ్యవసాయ యాంత్రీకరణలో పారదర్శకత పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వానాకాలం సీజన్ -2026 ముందస్తు ఏర్పాట్లపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం యంత్రాల కొనుగోలుపై ఇచ్చే 40శాతం సబ్సిడీని కంపెనీలకు అందజేస్తున్నారు.. అయితే, ఆ విధానానికి ఇకపై స్వస్తి చెప్పాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. ఇకనుంచి వ్యవసాయ పనిముట్లపై ఇచ్చే సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయాలని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మరోవైపు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తద్వారా విద్యుత్ ఖర్చును తగ్గించేలా చర్యలు చేపట్టనున్నారు. తొలుత కొండారెడ్డిపల్లి, జనంపేటలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించి.. ఆ తరువాత మొదటి దశలో 1600 రైతు వేదికలకు విస్తరించాలని రెడ్కో సంస్థకు మంత్రి తుమ్మల సూచించారు. వచ్చే వానాకాలం సీజన్ కు సంబంధించి అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విత్తనాల దగ్గర నుంచి ఎరువుల వరకు అందుబాటులోకి తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. వానాకాలం సీజన్ కు అవసరమైన ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలను ఏప్రిల్ నట్నలాఖరు నాటికి సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

# జేడీయూలో చేరిన నితీష్ తనయుడు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బిహార్ సీఎం నితీష్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ సొంత పార్టీ జేడీయూలో చేరారు. ఆదివారం పాట్నాలో జరిగిన ఒక కార్యక్రమంలో పార్టీ నేతల మధ్య జేడీయూ కండువా కప్పుకొన్నారు. జేడీయూ అధ్యక్షుడు, బిహార్ సీఎం అయిన నితీష్ కుమార్ త్వరలో రాజ్యసభకు వెళ్లబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీని ఎవరు నడిపిస్తారనే సందేహాలు వ్యక్తమయ్యాయి. పార్టీని నడిపించేందుకే నిశాంత్‌ను నితీష్ రాజకీయాల్లోకి తెచ్చినట్లు తెలుస్తోంది. జేడీయూలో చేరిన సందర్భంగా నిశాంత్ మాట్లాడుతూ .. పార్టీని నిలబెట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన తండ్రి నితీష్ రాజ్యసభకు వెళ్లాలన్నది ఆయన సొంత నిర్ణయమని, దాన్ని గౌరవిస్తానన్నారు. ఆయన మార్గదర్శకత్వంలో రాష్ట్రం కోసం పనిచేస్తానని వెల్లడించారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతానని చెప్పారు. ఈ నెల 16న రాజ్యసభ ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికలో నితీష్ గెలవడం లాంఛనమే. రాజ్యసభకు ఎంపీగా ఎన్నికైన తర్వాత నితీష్ బిహార్ సీఎం పదవికి రాజీనామా చేస్తారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి..

## వాసవి పాఠశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి,.......



మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తిని ఘనంగా సన్మానిస్తున్న వాసవి పాఠశాల మహిళ ఉపాధ్యాయులు





ర్మల్ జిల్లా మార్చి 8 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవం. . నిర్మల్ పట్టణంలోని వాసవి పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రదర్శన, వైద్యాశిభిరం, మహిళల ఏర్పాటు చేసిన క్రీడలను సందర్శించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు, డాక్టర్ లతో కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సెల్ఫీలు దిగి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఇప్పటికే అన్నిరంగాల్లో భాగస్వామ్యం అవుతున్నారని, అలాగే ప్రతి రంగంలో మహిళలు భాగస్వామ్యం కావాలన్నారు. వీటితో తమ పిల్ల విద్యపై నిర్లక్ష్యం చేయద్దని, విద్యా వంతులైనప్పుడే ఉన్నతమైన స్థాయికి ఎదుగుతారన్నారు. ఈ రోజు సందర్శించిన వాసవి పాఠశాల తననెంతో ఆకట్టుకుందని తేలిపారు. ఇప్పటికే విద్యా వ్యవస్థలో నిర్మల్ పట్టణంలో ఉన్నతమైన హంగులతో పాఠశాలలు ఉన్నాయని ప్రతి ఒక్కరు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వినీశ, రేజొనేన్స్ ప్రిన్సిపాల్ లావణ్య, వాసవి పాఠశాల నిర్వాహకులు ముత్యం రెడ్డి, జగదీశ్ రెడ్డి, పోతారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం నుంచి నిర్మల్, గద్వాల జిల్లాలకు మాత్రమే చోటు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## నీతి ఆయోగ్ 'బెస్ట్ ప్రాక్టీసెస్'కు పెంబి ఎంపిక

నిర్మల్ జిల్లా ఫేంబి మార్చ్ 8 అమృత్ తెలంగాణ కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద నిర్వహించే 'బెస్ట్ ప్రాక్టీసెస్' సెమినార్‌కు జిల్లాలోని పెంబి ఆస్పిరేషనల్ బ్లాక్ ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం (మార్చి 09) ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జరిగే ఉన్నత స్థాయి సెమినార్‌లో పెంబి బ్లాక్ సాధించిన ప్రగతిని ప్రత్యేకంగా ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కీలక రంగాల్లో పెంబి మండలం గణనీయమైన పురోగతి సాధించినందుకు ఈ అవకాశం దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి నిర్మల్, జోగులాంబ గద్వాల జిల్లాలు మాత్రమే ఈ సెమినార్‌కు ఎంపిక కావడం జిల్లాకు గౌరవకరమని తెలిపారు. పెంబి బ్లాక్‌లో అమలవుతున్న ఉత్తమ విధానాలు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను జాతీయ వేదికపై ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# శుభకార్యాలలో హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పటు, మావల, జైనథ్, బోథ్ పట్టణంలో జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా జైనథ్ లో పలు వివాహాది శుభకార్యాలకు హాజరయ్యేందుకు వెళ్లిన అయన ప్రసిద్ధ శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజాది కార్యక్రమాలని నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశిర్వదించడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి గారి వెంట మావల ఉప సర్పంచ్ కొత్తపెల్లి స్వప్న అడెల్లు , మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి , మాజీ కో-ఆప్షన్ రహీం ఖాన్, రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదు. : బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు మాత్రమే కాకుండా వారి హక్కులు, అవకాశాలపై సమాజంలో అవగాహన పెంచే సందర్భంగా నిలుస్తుందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నేడు మార్చి - 8 శ్రామిక అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసి మహిళ సంఘం (తుడుందెబ్బ) మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురంభీం కాలని లో నిర్వహించిన వేడుకల్లో అయన పాల్గొని ప్రసంగించడం జరిగింది. ముందుగా దేశానికి తమ సేవలను అందించిన సావిత్రిబాయి ఫులే, చాకలి ఐలమ్మ, మహా రాణి దుర్గావతి, రమాబాయి అంబెడ్కర్, గౌరీ లంకేశ్ వంటి మహిళా యోధుల చిత్రపటాలకు పూలమాలలు అర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డిమాట్లాడుతూ మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, శాస్త్రసాంకేతిక రంగాలు, క్రీడలు వంటి ప్రతి విభాగంలో మహిళలు ప్రతిభ చాటుతూ దేశ ప్రగతిలో కీలక భాగస్వాములవుతున్నారని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,మహిళలఆర్థిక స్వావలంబన కోసంస్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, మహిళల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల ఉప సర్పంచ్ కొత్తపెల్లి స్వప్న అడెల్లు ,మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి ,మాజీ కో-ఆప్షన్ రహీంఖాన్, రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ఐ వి ఎఫ్ సెంటర్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భుక్తపూర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన డా. చంద్రికాస్ ఫెర్టిలిటీ (ఐవిఎఫ్), మరియు ల్యాప్రోస్కోపిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. పిల్లలు లేని ఎంతోమందికి అధునాతన పద్ధతి ద్వారా సంతానాన్ని కలిగించే సేవలను అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ భవిష్యత్తులో ఎంతోమందికి సహాయపడాలనిశ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల ఉప సర్పంచ్ కొత్తపెల్లి స్వప్న అడెల్లు , మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి ,మాజీ కో-ఆప్షన్ రహీం ఖాన్, రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.




బోరంచు శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న డాక్టర్ అవినాష్ చంద్రిక దంపతులు

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి : అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## రిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాల ప్రారంభం: ఎంపీ గోడం నగేష్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నీ పురస్కరించుకొని జిల్లాలో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదివారం స్థానిక రిమ్స్ ఆసుపత్రిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, సన్ చారిటబుల్ ట్రస్ట్ ల సహకారంతో జిల్లాలో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా రిమ్స్ లో బేబీ ఫీడింగ్ రూమ్ (తల్లి పాల గది) ని, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (HPV) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎంపీ, కలెక్టర్ కలిసి ప్రారంభించారు. అనంతరం క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన ప్రత్యేక కిట్లను ఆవిష్కరించి వైద్య సిబ్బందికి అందేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు నిర్ధారణ ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ స్క్రీనింగ్ క్యాంప్ ద్వారా జిల్లాలోని మహిళలకు ఉచితంగా నాణ్యమైన వైద్య పరీక్షలు అందుబాటులోకి వస్తాయన్నారు. 9 నుండి 15 ఏళ్ల లోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించేందుకు హ్యూమ వ్యాక్సినేషన్ ప్రక్రియను జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేపడుతున్నట్లు వివరించారు. ఈ రోజు స్థానిక రిమ్స్, బోథ్, ఉట్నూర్ ఆసుపత్రుల్లో ప్రారంభించి, ప్రస్తుతనికి అందుబాటులో ఉన్న 1,700 వ్యాక్సిన్ లు పూర్తిచేయడంతో పాటు అవసరమైన వ్యాక్సినేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చి 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చేపట్టడం జరుగుతుందని వివరించారు.

ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన కోల్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, (CSR) నిధులతో రిమ్స్ ఆసుపత్రిలో మహిళల ఆరోగ్యం, శిశు సంరక్షణ కోసం అత్యాధునిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. తల్లుల సౌకర్యార్థం కోల్ ఇండియా నిధులతో 25 బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేసినట్లు, తల్లులు తమ బిడ్డలకు సురక్షితమైన వాతావరణంలో పాలిచ్చేలా ఈ గదులు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. అదేవిధంగా, మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ ముప్పును దృష్టిలో ఉంచుకుని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిధులతో గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలను అందజేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా క్యాన్సర్ మరణాల రేటు ఎక్కువగా ఉన్నందున, ముందుస్తుగా వ్యాధిని గుర్తించి మెరుగైన చికిత్స అందించడమే లక్ష్యంగా ఈ పరికరాలను అందుబాటులోకి తెచ్చామని, జిల్లా ప్రజల ఆరోగ్యం, విద్య పట్ల తాము ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, వార్డ్ కౌన్సిలర్ శ్వేత, మహిళ వైద్యులు, సిబ్బంది నీ కలెక్టర్, ఎంపీ శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. అనంతరం పలువురు మహిళలు రిమ్స్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేయగా ఎంపీ, కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వార్డ్ కౌన్సిలర్ శ్వేత, సన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అశోక్ ముస్తాపూరే, ఇండియా ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యసాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు నిత్యసాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కారం నిర్వహించారు. సమాజ సేవలో భాగంగా మహిళా కార్మికుల కృషిని గుర్తిస్తూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ట్రస్ట్ సేవలు - అవగాహన ఈ సందర్భంగా ట్రస్ట్ కోరుట్ల ఇంచార్జ్ సుమ మాట్లాడుతూ నిత్యసాయి ఛారిటబుల్ ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యాలను వివరించారు. నిరుపేదలకు అండగా నిలవడం, విద్య, వైద్య రంగాల్లో సహాయం అందించడం, సామాజిక చైతన్యం తీసుకురావడమే ట్రస్ట్ ధ్యేయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి కూడా కార్మికులకు వివరించారు. వేడుకల్లో భాగంగా మహిళా కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి గౌరవార్థం రుచికరమైన వెజ్ భోజనాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ పట్టణ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న మహిళల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం ముగింపులో మహిళా కార్మికులకు ట్రస్ట్ తరపున సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ కార్డుల ద్వారా భవిష్యత్తులో ట్రస్ట్ నుండి అందే వివిధ రకాల సహాయ సహకారాలను పొందే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం.

జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 08: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన లబ్ధిదారు ఏడపెల్లి బాబాయ్ ఇంటికి ఆదివారం గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తైదల అంజయ్య పాల్గొని, గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవీన్, నాయకులు మర్రిపెల్లి శంకర్, గంగుల మల్లేశం, హరేందర్, సాయి, మహేష్, శేఖర్, సత్యం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



తానూరు మండలంలోని బామ్ని గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుబీర్ మార్చ్ 8 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని దొడర్నా గ్రామంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. లబ్ధిదారులతో మాట్లాడటం జరిగింది లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఇండ్ల నిర్మాణం జరిగిన కొద్దీ డబ్బులు అకౌంట్ లో పడుతున్నవి అని చెప్పడం జరిగింది. ఇందిరమ్మా ఇండ్ల పట్ల గిరిజన మహిళలు ఆనందం వ్యక్తం చేశరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ జి.విట్టల్ రెడ్డి. వెంట ఏఎంసీ చైర్మన్ గోనెలు కళ్యాణ్, మాజీ జెడ్పిటిసి చౌవాన్ శంకర్,గ్రామ సర్పంచ్ వందన బాయి, బిక్కు మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ ాావీజ చైర్మన్ సంతోష్, జుశ్గాుజ సంజయ్,ాావీజ డైరెక్టర్ అరుణ్,మాజీ సర్పంచ్ విజయ్, మండల సీనియర్ నాయకులు ,సూది రాజన్న,సాయి, దత్తు మరియు మండల సీనియర్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులకు చర్యలు తప్పవు.

## కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చి 8 ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులకు కఠిన చర్యలు తప్పవని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆదివారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహనికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని, నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో తెలంగాణా ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని, ఈ క్రమంలో ఇలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అన్నారు. భారత దేశానికి వన్నె తెచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ అని, రాష్ట్రాన్ని ప్రగతిపతంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలను, నిందితులను ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పోరు యాత్రలో పాల్గొన్న శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ నియోజకవర్గంలోని బేలా మండలం సంగిడి గ్రామంలో "రైతు పోరుబాట" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరై రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకన్నారులి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు 50 శాతం కూడా అమలు కాలేదని అన్నారు. అలాగే ఫసల్ బీమా పథకం అమలు కోసం బడ్జెట్‌లో రూ.3000 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు రూ.3 కూడా విడుదల కాలేదని తెలిపారు. ఈ కారణంగా అకాల వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వ్యవసాయం కొనసాగించడం కూడా కష్టంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు. అందువల్ల రైతులందరూ కలిసి రైతు భరోసా నిధులను వెంటనేవిడుదల చేయాలని ప్రభుత్వాన్ని విధానసభలో నిలదీయడానికి తనకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతులను కోరారు. రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులందరూ ఐక్యంగా నిలబడి రైతుల హక్కుల సాధన కోసం ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్. రామదాసు. మురళీధర్. గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి ప్రవీణ్ సుభాష్.నందు ఇంద్ర శేఖర్. కరుణాకర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

# పెద్దాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న డాక్టర్ రఘు





మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 08: జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన మల్లన్న జాతరలో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పాల్గొన్నారు.గ్రామానికి వచ్చిన సందర్భంగా

ఆలయ కమిటీ నాయకులు, వీడీసీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ రఘును కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమలత – జీవన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తేలుకంటి గంగాధర్, నాయకులు దండుగుల శ్రీనివాస్, రేండ్ల రాజన్న, చెట్లపల్లి దేవేందర్ గౌడ్, నల్ల వెంకటేష్, కొత్తూరి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక బస్ స్టాండ్ లో సన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బేబీ ఫీడింగ్ రూమ్ (తల్లి పాల గది) ఏర్పాటు




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక బస్ స్టాండ్ లో సన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ (తల్లి పాల గది) ని ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ మహిళా ఉద్యోగులను కలెక్టర్, ఎంపీ శాలువాతో సత్కరించారు. పాల్గొన్న ఆర్టీసీ డిఎం ప్రతిమ రెడ్డి, సన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి అశోక్ ముస్తాపురే, బోసరే గణేష్, మహిళలు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు.

# క్రికెట్ ఆడి - ఉత్సాహ పరిచి

## మండుటెండలో యువకులతో క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్




అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నెరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన మేగా క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. యువకులు తీవ్రమైన ఎండల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, ప్రతాప్, సాబ్లే సంతోష్ పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు రేపు 'మోటివేషన్ అండ్ గైడెన్స్' సెషన్:తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం రేపు (మార్చి 9, 2026) ప్రత్యేకమైన 'మోటివేషన్ అండ్ గైడెన్స్' సెషన్ ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా నిర్వహించనున్నట్లు జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారికి లక్ష్మణ్, అజయ్ లు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమం రేపు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టీ–శాట్ నిపుణ (T-SAT Nipuna)ఛానల్ద్వారాప్రత్యక్ష ప్రసారం చేయబడు తుందనీ, ఈ సెషన్ ద్వారా విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు అవసరమైన సూచనలు, సలహాలను ఆమె స్వయంగా వివరించనున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులు ఏవైనా సందేహాలు ఉంటే, ప్రసార సమయంలో 040–23540326,23540726 లేదా టోల్ ఫ్రీనంబర్ 18004254039ద్వారా సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చనీ సూచించారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,

ప్రతి పదవ తరగతి విద్యార్థి ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. విద్యార్థులు టీ–శాట్ టీవీ ఛానల్‌తో పాటు టీ–శాట్ యాప్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా ఈ సెషన్‌ను వీక్షించవచ్చునీ వివరించారు.

# రేపటి నుంచి రెండవ విడత వార్డు సభ్యుల శిక్షణ



పెద్దవూర :అమృత్ తెలంగాణ: మండలంలోని 14 గ్రామ పంచాయతీల 112 మంది వార్డు సభ్యులకు ఈ నెల 2 నుంచి 07 వరకు జరిగిన మొదటి విడత శిక్షణ కార్యక్రమం ముగిసింది. పంచాయతీరాజ్ చట్టం, 24 అంశాలపై శిక్షకులు అవగాహన కల్పించారు. ఎంపీడీవో మానే ఉమాదేవి ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చెశారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని వార్డు సభ్యులకు సూచించారు. తమ వార్డులలో ఉన్న మౌలిక వసతులు, విద్యుత్, తాగునీరు, మురుగు కాలువలు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు సమావేశాలలో చర్చించుకుంటూ సర్పంచ్ దృష్టికి తీసుకువస్తూ పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ పంచాయతీ సమావేశాలలో తగిన సూచనలివ్వాలని పేర్కొన్నారు. భేషజాలకు పోకుండా ప్రజలకు అవసరమైన పనులను చేయడంలో కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా చూడాలన్నారు. శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ట్రైనింగ్ పత్రాలు అందజేశారు.

రెండవ విడత మిగిలిన 14 గ్రామ పంచాయతీ ల 122 వార్డు సభ్యులకు నేటినుంచి నుంచి 14 వ తేదీవరకు రెండవ విడత శిక్షణ శిభిరం నిర్వహిస్తునట్లు తెలిపారు. మండల పంచాయతీ అధికారి విజయకుమార్, స్థానిక సర్పంచ్ వెంకటయ్య, ట్రైనర్స్ ఖాజా, నిరంజన్, సైదా నాయక్, రాజశేఖర్, మండల పంచాయత్ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఎం ఐ ఎం సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాన్ గారిని పరామర్శించి కంది శ్రీనివాస రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బాధిత కుటుంబాలకు అండగా ఉంటారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆదిలాబాద్ పట్టణలోని అంబేద్కర్ నగర్ కి చెందిన ఎం ఐ ఎం సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాన్ అనారోగ్యంతో బాధపడడంతో వారి నివాసనికి వెల్లి పరామర్శించిన అదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి గారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆడే గజేందర్


రిబ్బన్ కట్ చేస్తున్న ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ తలమడుగు మండలం కోడద్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఆడే గజేందర్ గారు స్థానిక సర్పంచ్ ప్రియాంక లక్ష్మారెడ్డి గారితో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పేద ప్రజలకు గృహవసతి కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇచ్చోడ ఆత్మ చైర్మన్ కౌడల నారాయణ, తలమడుగు మండల అధ్యక్షుడు కళ్యాణం రాజేశ్వర్, రుయ్యాడి సర్పంచ్ ఉడుగు రాకేష్, పొన్నారి ఉప సర్పంచ్ రాం రెడ్డి, నాయకులు బాబు ఖాన్, గడుగు గంగన్న,ప్రవీణ్ రెడ్డి, సాంబశివ, చిలుకూరి వెంకట్ రెడ్డి,దేవన్న, ఎస్సీ మండల అధ్యక్షుడు కొల్లూరి స్వామి,నల్ల దేవిదాస్,ఆనంద్,సునీల్, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు

## మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన మాల మహార్ కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం



మాల సంఘం ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ కు సన్మానం దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ మీరు ప్రజలతో ఎన్నుకోబడిన కౌన్సిలర్లు కాబట్టి మీరు మీ వాడలో మంచి అభివృద్ధి సాధించి మన కులానికి పేరు తేవాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలియజేశారు అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న సుధాకర్ ఉ ప అధ్యక్షులు సుదీర్ సీనియర్ నాయకులు అశోక్ మాజీ అధ్యక్షులు సూరం బాగువన్లు అసోసియేషన్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర మరియు ముచ్చ రఘు మరియు మాల మహార్ సోదరులు తదితరులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్స్ రణదీవే నగర్ కౌన్సిలర్ అన్నపూర్ణ ఫిల్టర్ బెల్ట్ కౌన్సిలర్ శృతిమంగేష్, రాంనగర్ కౌన్సిలర్ తీగుట్ల అంజలి అనిల్ కుమార్ కురిసింది నగర్ కిషోర్,కౌన్సిలర్ ఖానాపూర్ కౌన్సిలర్ గజ్జల విజయకుమార్ మహాలక్ష్మి వాడ కౌన్సిలర్ ప్రేమ్ కోర్టికల్ కె ఆర్ కె కాలనీ కౌన్సిలర్ నాగ సేన్ తదితరులు పాల్గొన్నారు

## జాంభవంతుని విగ్రహ ప్రతిష్టకు విరాళం..



ఆలేరు.అమృత్ తెలంగాణ: ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఆదిజాంభవ మఠంలో జాంభవంతుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంద్రపాలనగర గ్రామ మాదిగ కమ్యూనిటీ సభ్యుల సహకారంతో విగ్రహ ఆవిష్కరణ కోసం రూ.12,000లను చందాగా అందజేశారు. గ్రామం తరపున రుద్రాల గోపాల్ గురుస్వామి, మంటి శంకర్, రుద్రాల అశోక్, మంటి మల్లేష్, గొళ్ళెపల్లి గణేష్, రుద్రాల విక్కీ ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దాతలను ఘనంగా సన్మానించారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

ఆలేరు .ఇచ్చిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, సీపీఐఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, ఆర్.జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన వంట గ్యాస్ సీలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ, ఆలేరు పట్టణంలో ఆదివారం రైల్వే గేట్ ఆవరణలో కట్టెలు పోయితో వంటచేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ జనార్ధన్ మాట్లాడుతూ,ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చేతగాని, బీ జే పీ మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి, ప్రజలపై అదనపు ఆర్థిక భారాలను మోపడాన్ని తీవ్రంగా ఖండించారు. బీ జే పీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 12 సంవత్సరాల కాలంలో లెక్కలేనన్ని సార్లు పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ సిలిండర్ల ధరలను విపరీతంగా పెంచిందని,ధరలను పెంచే,ప్రజలను ముంచే ప్రభుత్వంగా బీ జే పీ పాలన ఉన్నదని ఎద్దేవా చేశారు. బీ జే పీ మోడీ ప్రభుత్వానికి ప్రజల మీద కంటే బడా బడా సంపన్నుల మీద,ప్రజలను దోపిడీ చేసి సంపాదించిన కోట్లాది రూపాయల ఆదాయంను సమకూర్చుకున్న పెట్టుబడిదారుల మీదనే ప్రేమ ఎక్కువని స్పష్టం చేశారు.

## ఆ కామెంట్స్ నన్ను బాధించాయి అంటున్న జాన్వీ కపూర్......



బాలీవుడ్ లో అతిలోక సుందరి శ్రీదేవి కూతురు అనే బ్రాండ్ ఇమేజ్ తో హీరోయిన్ గా అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. ఈ అమ్మడు కెరియర్ ఆరంభం నుంచి కమర్షియల్ సినిమాలు కంటే కథాబలం ఉండి తనని తాను ఎస్టాబ్లిష్ చేసుకునే సినిమాలే ఎక్కువగా చేస్తూ వస్తుంది. రెండో సినిమానే ఏకంగా బయోపిక్ కథని ఎంపిక చేసుకొని అందరికి షాక్ ఇచ్చింది. ఈ మూవీతో కూడా ఆమె మెప్పించింది. ఇక ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఈ అమ్మడు వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది. ఇప్పుడు కమర్షియల్ సినిమాల వైపు దృష్టి పెడుతుంది. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకోవడంతో కమర్షియల్ హీరోయిన్ గా ఎస్టాబ్లిష్ అయ్యే ప్రయత్నం మొదలు పెట్టింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో తన కెరియర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. సినిమా ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టిన ఆరంభంలో చాలా మంది తనని నెపోకిడ్ అంటూ సోషల్ మీడియాలో దారుణంగా విమర్శిస్తూ కామెంట్స్ చేసేవారు. నటన రాకుండా ఎందుకు హీరోయిన్స్ అయిపోతారో అంటూ వేధించారు. ఆ కామెంట్స్ చూసినపుడు తీవ్రంగా బాధేసింది. కొన్ని సందర్భాలలో ఆ కామెంట్స్ చూసి కన్నీళ్లు వచ్చేవి. ఎంత బెటర్ గా నటించి మెప్పించే ప్రయత్నం చేసిన కూడా ప్రతి సారి కూడా నెపోకిడ్ ఆమె విమర్శలు వినిపిస్తూ ఉండేవి. తల్లిదండ్రులు సెలబ్రిటీలుగా వారి పిల్లలు సెలబ్రిటీలుగా నటిగా కెరియర్ ఎంచుకొకూడదా అని వారి విమర్శలు చూసినపుడు అనిపించేది.

## ఆ మహిళలతో ఉండటం ఆనందంగా ఉంది - అడవి శేష్



టాలీవుడ్ లో తన మార్క్ స్టోరీ టెల్లింగ్ తో ఎంతో పేరు తెచ్చుకున్నాడు అడవి శేష్. ప్రత్యేక కథలతో థ్రిల్లింగ్ సస్పెన్స్ నేపథ్యంలో సినిమాలు తీస్తూ హిట్ మీద హిట్ కొడుతున్నాడు. తాజాగా హిట్-2తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు ఈ టాలర్ స్టార్. తాజాగా ఈ హీరో తన ఇన్ స్టా వేదికగా చేసిన ఓ పోస్టు చాలా మందిని ఆకట్టుకుంటోంది. అందులో అడవి శేష్ తో పాటు బాలీవుడ్ డైరెక్టర్ ప్రొడ్యూసర్ కొరియోగ్రాఫర్ అయిన ఫరాఖాన్ బుట్ట బొమ్మ పూజా హెగ్డేతో కలిసి ఉన్న పిక్ ను పోస్టు చేశారు. ఫరాఖాన్ డైరెక్టర్ గా అడవి శేష్ - పూజా హెగ్డే హీరోహీరోయిన్లుగా ఓ సినిమా తెరకెక్కనుందని అనుకుంటే పొరబడినట్లే. ఎందుకంటే వీరు కలిసింది సినిమా కోసం కాదు. హైదరాబాద్ లో జరిగిన ఫిక్కీ సమావేశానికి వీరు హాజరయ్యారు. ఓ పిక్ లో అడవి శేష్ ఫరాఖాన్ పూజా హెగ్డేతో పాటు ఫిక్కీ ఫ్లో మాజీ ప్రెసిడెంట్ పింకీ రెడ్డితో కలిసి కనిపించారు. మరో పిక్ లో అడవి శేష్ ఫరాఖాన్ పింకీ రెడ్డి ఉన్నారు. ఈ రెండు పిక్స్ పోస్టు చేసిన అడవి శేష్.. వీరితో అద్భుతమైన సమయాన్ని గడిపినట్లు క్యాప్షన్ ఇచ్చారు. సూపర్ వైబ్రంట్ ఫరా ఖాన్ లవ్లీ పూజా హెగ్డే లాంటి విజయవంతమైన విద్యావంతులైన మహిళలతో కలిసి సమావేశంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పోస్టులో పేర్కొన్నాడు. ఈ యంగ్ హీరో వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతున్నాడు. గూఢచారి ఎవరు మేజర్ తో హ్యాట్రిక్ విజయాలు సాధించిన అడవి శేష్.. ఇప్పుడు డబుల్ హ్యాట్రిక్ పై కన్నేశాడు. ఈ క్రమంలో ఇటీవలె హిట్-2 తో మరో భారీ సక్సెస్ ఖాతాలో వేసుకున్నాడు. దీంతో తదుపరి రెండు సినిమాలతోనూ హిట్లు అందుకుని డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయాలని ప్లాన్ వేశాడు. ఈక్రమంలోనే గూఢచారికి సీక్వెల్ గా జీ-2 ను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించారు. మేజర్ తో దక్కిన పాన్ ఇండియా క్రేజ్ ని ఎన్ క్యాష్ చేసుకునేలా ఈ సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారు.

## జిగేల్ అనిపించేలా నిధి సోషల్ సోయగాలు..!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ సినిమాల లెక్క ఎలా ఉన్నా సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత కేవలం ఒకటి రెండు సినిమాలే చేసిన అమ్మడు ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఆ సినిమాపై చాలా హోప్స్ పెట్టుకుంది నిధి. గల్లా అశోక్ డెబ్యూ మూవీ హీరో లో నటించిన అమ్మడు మరో సినిమాకు సైన్ చేయలేదు. తమిళ్ లో సినిమాలు కొన్ని చేసి అక్కడ క్రేజ్ ఏర్పరచుకుంది. అయితే తెలుగులో ఛాన్స్ లు రాక చేయట్లేదా లేక వచ్చిన అవకాశాలను అమ్మడు కాదంటుందా అన్నది తెలియాల్సి ఉంది.పవన్ సినిమా తప్ప నిధి అగర్వాల్ మరో తెలుగు సినిమాకు సైన్ చేయలేదు. ఇక సినిమాలతో సంబంధం లేకుండా అమ్మడు సోషల్ మీడియాలో రెచ్చిపోతుంది. నిధి అగర్వాల్ ఫోటో షూట్ సోషల్ మీడియా ఫ్యాన్స్ కి స్పెషల్ సర్ ప్రైజ్ అందిస్తున్నాయి. లేటెస్ట్ గా నిధి తన క్రేజీ లుక్స్ తో మరోసారి తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ని బుట్టలో వేసుకునే ప్రయత్నం చేసింది. స్లీవ్ లెస్ జాకెట్.. తొడలు కనిపించేలా మిడ్డితో అమ్మడి ఫోటో షూట్ అదరహో అనిపిస్తుంది. అలా క్యూట్ గా చూస్తున్నా తన చూపుల మాయలో పడిపోయి ప్రేక్షకులు గిల గిల తన్నుకుంటున్నారని చెప్పొచ్చు. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకోవాలనే తాపత్రయం ఉన్నా అవకాశాలు పెద్దగా లేకపోయే సరికి సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో రెచ్చిపోతుంది అమ్మడు. అంతేకాదు సోషల్ మీడియాలో తనకున్న ఈ క్రేజీ ఫాలోయింగ్ చూసి ఆమెతో ప్రొడక్ట్ ప్రమోషన్స్ చేయించుకుంటున్నారు. వాటి వల్ల కూడా ఆదాయం వస్తుండటంతో అమ్మడు అలా కూడా సంపాదిస్తుంది. ఇన్ స్టాగ్రాం ఓపెన్ చేస్తే చాలు నిధి తన యాడ్స్ తోనే కెరీర్ కొనసాగిస్తుందని అనిపిస్తుంది. వీరమల్లు సినిమా రిలీజ్ అయ్యాక ఏమన్నా మళ్లీ తెలుగులో నిధి అగర్వాల్ బిజీ అయ్యే ఛాన్స్ ఉందేమో కానీ ప్రస్తుతం నిధి కేవలం సోషల్ మీడియాతోనే టైం పాస్ చేస్తుంది. ఆమెను ఇన్ స్టాగ్రామ్ లో చూసి సంతృప్తి చెందుతున్న ఫ్యాన్స్ కూడా ఉన్నారు. అందుకే నిధి గేర్ మార్చి తన సినిమాల వేగాన్ని పెంచితే ఈ క్రేజ్ డబుల్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. మరి నిధి అగర్వాల్ తన సినిమాల విషయంలో ఆలోచన మార్చుకుంటుందా లేదా అన్నది చూడాలి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ప్రియాంక జవాల్కర్ .. హద్దులు దాటేస్తోందిగా..



యంగ్ హీరోయిన్ ప్రియాంక జవాల్కర్ తెలుగు అభిమానులకు పరిచయం అవసరం లేని పేరు. ఇక ఈ ముద్దుగుమ్మ గ్లామర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తొలిచూపులతోనే గుండెల్ని కొల్లగొట్టే అందం ఆమె సొంతం. అచ్చమైన తెలుగు హీరోయిన్ గా ప్రేక్షకులను అలరిస్తోంది. అలా ఓ వైపు సినిమాలు మరో వైపు హాట్ హాట్ సొగసులతో కుర్ర కారు గుండెల్ని పిండేసేలా రచ్చ చేస్తోంది. గ్లామర్ విందుతో మతులు పోగొట్టే ఈ బ్యూటీ.. అదిరిపోయే అవుట్ ఫిట్ లో దర్శనమిస్తూ రోజు రోజుకూ మరింతగా మతులు పోగొడుతోంది.ఈ మధ్య తగ్గేదే లేదు అంటూ యమా ఉషారెక్కిస్తుంది అభిమానులను. నిత్యం సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉంటూ హాట్ ట్రెండీ లో ఫోజులిస్తోంది. హాట్ క్లీవేజ్ షోతో మత్తెక్కిస్తోంది. రోజు రోజుకీ తెగ మెరిసిపోతూ కవ్వ్ కవ్విస్తోంది. అందం అంత నాదగ్గరే ఉందంటూ తెగ ఎక్సపోసింగ్ చేస్తూ కుర్ర కారుకి చమటలు పట్టిస్తుంది. ట్రెడిషనల్ వేర్ ట్రెండీ వేర్ లో దర్శనమిస్తూ ఫాలోయర్స్ ను ఊర్రూతలూగిస్తోంది. తాజాగా మరో కొత్త ఫోటో షూట్ ను పోస్ట్ చేసింది. ఇవి చూస్తుంటే ప్రస్తుతం ప్రియాంక దుబాయ్ లో ఉన్నట్టు తెలుస్తోంది. వేకేషన్ కోసం అక్కడికి వెళ్లిందా? లేదా ఏమైనా చమూవీ షూటింగ్ కోసం వెళ్లిందా? అన్నది క్లారిటీ లేదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com